TIMES OF VARTHA (03-04-24)_times of varha main (13-2).qxd 4/3/2024 8:03 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | బుధవారం, 03 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 269 | పేజీలు 07 | వెల : 6/-


## ఈ పాపం ఎవరిది ....?





- నీరు లేక ఎండుతున్న ఆ కేరు...! చేతికి వచ్చిన పంట పొలాలు బుగ్గి పాలు...?
- భూగర్భ జలాలు అడుగంటడంతో మోదున ప్రమాద ఘటికలు,..!
- సాగు, తాగునీటికి తప్పని తిప్పలు...!


7లో..

# పదేండ్ల పాలన... వందేండ్ల విధ్వంసం

- ఎన్నికల్లో లబ్ది కోసమే పొలంబాట
- చనిపోయిన రైతుల వివరాలు ఇస్తే ఆదుకుంటాం
- కేంద్రంలో కాంగ్రెస్‌దే అధికారం
- జూన్ 9న ఎర్రకోటపై జెండా ఎగరేస్తాం
- 6న తుక్కుగూడలో జాతీయ కాంగ్రెస్ మ్యానిఫెస్టో విడుదల : సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, జూన్ 9వ తేదీన ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాంలీలా మైదానంలో ప్రమాణ స్వీకారానికి అందరూ ఆహ్వాని తులేనన్నారు. ఈ నెల 6న రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో జాన జాతర సభ నిర్వహించనున్నట్టు సీఎం ప్రకటించారు. మంగళవారం రాష్ట్ర ఐటీ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డితో కలిసి సభకు సంబంధించిన స్థలాన్ని సీఎం పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేవంత్ మాట్లాడారు.. ఈ నెల 6న తుక్కుగూడలో నిర్వహించే సభలో జాతీయ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేయబోతున్నట్టు తెలిపారు. తెలంగాణ ప్రాంతం కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రత్యేకమన్నారు. సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో వందేండ్ల విధ్వంసం చేశారని ఆరోపించారు. సూర్యాపేటలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను రేవంత్‌రెడ్డి ఖండించారు. కేసీఆర్ ఇప్పటికైనా పొలం బాట పేరుతో పదేండ్ల తరువాత రైతుల వద్దకు రావడం సంతోషంగా ఉందన్నారు. అధికారం పోకుండా ఉండి ఉంటే కిందపడి గాయం కాకుండా ఉ ంటే, కూతురు జైలుకు వెళ్లకపోయి ఉంటే, ఆయన ఎవరికీ దొరికే వారు కాదని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది అని కేసీఆర్ అంటుండు.. ఎండాకాలంలో వర్షాలు పడతయా అని ప్రశ్నించారు. గత వర్షాకాలంలో వానలు పడలేదని, కేసీఆర్ పాపాల కు వరుణ దేవుడు కూడా భయపడి పారిపోయాడనీ చమత్కరించారు. కేసీఆర్ చేసిన పాపాలను తమపై రుద్దాలని చూడొద్దని హెచ్చరించారు. 64,75,581 మంది రైతుల ఖాతాల్లో తమ ప్రభుత్వం రైతు బంధు వేసిందని, మిగిలిన నాలుగు లక్షల మంది ఖాతాల్లో ఎన్నికల కోడ్ ముగియగానే వేస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ సూర్యాపేట పర్యటనలో ఒక్క సెకన్ కూడా కరెంట్ పోలేదన్నారు. కేసీఆర్ ప్రెస్‌మీట్‌లో జనరేటర్ సరిగ్గా లేకుంటే తమకేమీ సంబంధమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు ఉన్నాయని, అందులో నుంచి రూ.వంద కోట్లు రైతులకు ఇచ్చి ఉంటే బాగుండేదన్నారు. రాష్ట్రంలో 200 మంది రైతులు చనిపోయారని కేసీఆర్ చెప్పుతున్నారని, వారి వివరాలు ప్రభుత్వానికి ఇస్తే ఆదుకుంటామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకే కేసీఆర్ నక్కజిత్తుల వేషాలు వేసుకొని జనాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డల కండ్లలో సంతోషం చూసి కేసీఆర్ నిప్పులు పోసుకుంటున్నారన్నారు. కేసీఆర్ పర్యటన చూస్తోంటే వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థ యాత్రలకు వెళ్లినట్లుందన్నారు. కేసీఆర్ రద్దయిన వెయ్యి రూపాయల నోటు లాంటి వారని ఎద్దేవా చేశారు. 'ప్రతి వారం కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లాలి.. ప్రతిపక్ష నాయకుడిగా తన బాధ్యత నేర వేర్చాలి..' అని రేవంత్ చురకలు అట్టించారు. ఈ నెల 6న



నిర్వహించే జాన జాతర సభ కు రాష్ట్రంలోని నలుమూలాల నుంచి పెద్దసంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి రావాలని సీఎం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# రేవంత్ బీజేపీలోకి వెళ్లడం పక్కా



- లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగేది అదే
- బీఆర్ఎస్ శ్రేణుల సమావేశంలో కేటీఆర్ వ్యాఖ్యలు
- మల్కాజ్‌గిరిలో బీజేపీతోనే బీఆర్ఎస్ పోటీ.. కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థిని పెట్టిందని విమర్శ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీలోకి వెళ్లడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జోస్యం చెప్పారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం బీజేపీలోకి వెళ్లే మొట్టమొదటి వ్యక్తి రేవంత్‌రెడ్డే అని వ్యాఖ్యానించారు. అలియాబాద్‌లో మంగళవారం జరిగిన మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నరేంద్రమోదీని చౌకీదార్ చోర్ హై అని రాహుల్ గాంధీ అంటుంటే రేవంత్ మాత్రం మోదీ హమారా బడే భాయి ( పెద్దన్న ) అంటున్నారని గుర్తు చేశారు. అసలు సీఎం రేవంత్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కోసం పని చేస్తున్నాడా లేక నరేంద్ర మోదీ కోసం పనిచేస్తున్నాడా అనే సందేహం కలుగుతోందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. లిక్కర్‌స్కాంలో కేజ్రీవాల్ అరెస్ట్ అన్యాయ మని అంటున్న రేవంత్ కవిత అరెస్టు కరెక్ట్ అని ఎలా అంటారని నిలదీశారు. మందికి పుట్టిన బిడ్డ లని తమ బిడ్డలని చెప్పుకోవడమే సీఎం రేవంత్ తత్వమని, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని తాను చేశానని చెప్పుకోవడానికి సిగ్గుండాలని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడితే పేగులు మెడలో వేసుకుంటా అని రేవంత్‌రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదమని, ఆయన పక్కనే ఉన్న నల్లగొండ, ఖమ్మం మానవ బాంబులతో జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్ సూచించారు. ఆ తర్వాతే ఈటల ఓట్లడగాలి: మల్కాజ్‌గిరిలో బీజేపీతోనే బీఆర్ఎస్‌కు పోటీ అని, కాంగ్రెస్ పార్టీ డమ్మీ అభ్యర్థిని పెట్టిందని కేటీఆర్ అన్నారు. అందుకే మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్‌కు ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. మల్కాజ్‌గిరి అభివృద్ధికి కేసీఆర్ ఏం చేశారో తాము చెప్పగలమని,, కేంద్రంలోని బీజేపీ సర్కారు ఏం చేసిందో చెప్పి ఈటల రాజేందర్ ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. పదేళ్లుగా కంటోన్మెంట్ భూములు కావా లని అడిగితే బీజేపీ ప్రభుత్వం స్పందించలేదని, చివరికి తెలుగు అధికారి గిరిధర్ వల్ల పైల్ కదిలిందని మిగతా 7లో..

# ఫోన్ ట్యాపింగ్ హార్డ్‌డిస్క్‌లు ధ్వంసం

- నాగోల్ మూసీలో కంప్యూటర్ల పరికరాల ముక్కలు రికవరీ
- ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే.. ఫోన్‌ట్యాపింగ్ చేశామన్న భుజంగరావు, తిరుపతన్న
- వారిద్దరి కస్టడీ పూర్తి.. 6 వరకు రిమాండ్
- రాధాకిషన్‌రావు కస్టడీపై నేడు న్యాయమూర్తి నిర్ణయం
- మరో అదనపు ఎస్పీ వేణుగోపాల్‌రావుకు నోటీసులివ్వనున్న స్పెషల్ టీం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న ఉప ఎన్నికల సమయంలో ప్రభాకర్‌రావు ఇచ్చిన విపక్షాలకు సంబంధించిన ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ చేసినట్టు అంగీకరించారు. ఈ మారు బీఆర్ఎస్ ప్రభుత్వమే తిరిగి వస్తుందనుకున్నామనీ, కానీ రాకపోవటంతో ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు గతేడాది డిసెంబర్ 4న ఫోన్‌ట్యాపింగ్‌కు ఉపయోగించిన కంప్యూటర్ల హార్డ్‌డిస్క్‌లను ముక్కలు చేసి, వాటిని నాగోల్ వద్ద మూసీ నదిలో పడేశామని భుజంగరావు, తిరుపతన్న ఒప్పుకున్నారు. ఈ మేరకు నాగోల్ మూసీ నది ఒడ్డు నుంచి ఐదు కంప్యూటర్ హార్డ్ డిస్క్ కవర్లను, ఆరు హార్డ్‌డిస్క్ ముక్కలను తాము స్వాధీనపర్చుకున్నట్టు రిమాండ్ రిపోర్ట్‌లో దర్యాప్తు అధికారులు వివరించారు. అలాగే, ఎస్ఐబీలోని ప్రణీత్‌రావు ఏర్పర్చుకున్న లాగ్‌రూంలో ధ్వంసం చేసిన కంప్యూటర్ అవశేషాలను ఆ పరిసరాల్లోనే సగం కాలిన డాక్యు మెంట్లను ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించినవి తాము స్వాధీనపర్చుకున్నట్టు కూడా ఇందులో పేర్కొన్నారు. విపక్షాలకు చెందిన ఫోన్ నెంబర్లేగాక పలువురు ప్రయివేటు వ్యాపారులు, ప్రముఖ వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్టు కూడా నరేశ్ అనే ఎస్ఐబీ కానిస్టేబుల్‌ను విచారించగా బయటపెట్టినట్టు ఈ రిపోర్ట్‌లో వివరించారు. తనతో పాటు మరికొందరు కానిస్టేబుళ్లు పైఅధికారుల ఆదేశాల మేరకు ఫోన్‌ట్యాపింగ్ స్పెషల్ టీంలో పని చేసినట్టు నరేశ్ తెలిపాడు. అలాగే, ఈ టీంలో వరంగల్ రేంజ్‌కు చెందిన మరొక అదనపు ఎస్పీ వేణుగోపాల్‌రావు కూడా పాల్గొని ఫోన్‌ట్యాపింగ్‌ల వ్యవహారాన్ని ముందుకు నడిపించాడని భుజంగరావు, తిరుపతన్న అధికారులకు వివరించారు. దీంతో, వేణుగోపాల్ రావుతో పాటు మరికొందరు అధికారులకు విచారణకు హాజరుకావాలని కోరుతూ 41 సీఆర్పీసీ కింద దర్యాప్తు అధికారులు నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణ కోసం మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును తమ కస్టడీకి ఇవ్వాలంటూ దర్యాప్తు అధికారులు పెట్టుకున్న పిటిషన్‌పై న్యాయమూర్తి తన తీర్పును బుధవారానికి వాయిదా వేశారు. మొత్తమ్మీద, ఒకవైపు పోలీసు అధికారుల నేరాన్ని ఈ కేసులో నిరూపించటానికి అవసరమైన ఆధారాలను సేకరిస్తున్న స్పెషల్ టీం అధికారులు.. మరోవైపు, ఫోన్‌ట్యాపింగ్‌లకు ప్రధాన సూత్రధారులుగా వ్యవహరించిన అప్పటి బీఆర్ఎస్ నాయకులకు సంబంధించిన కూపీని జాగ్రత్తగా లాగుతున్నట్టు తెలిసింది. రాజకీయ ప్రముఖులపై తాము చేతులు వేసే ముందు దానికి తగ్గ ఆధారాలను పక్కాగా సేకరించి అడుగు వేయాలని ప్రస్తుత పొలిటికల్ బాస్‌ల నుంచి దర్యాప్తు అధికారులకు ఆదేశాలున్నట్టు తెలిసింది. ప్రధానంగా, ప్రభాకర్‌రావును అదుపులోకి తీసుకొని విచారించాకే.. అప్పటి రాజకీయ ప్రముఖుల పాత్ర గురించి ఒక అంచనాకు దర్యాప్తు అధికారులు వచ్చే అవకాశమున్నదని తెలిసింది.

## భుజంగరావు, తిరుపతన్నకు ఈ నెల 6 వరకు రిమాండ్

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నకు ఈనెల 6వ తేదీ వరకు జ్యుడీషియల్ రిమాండ్‌ను విధిస్తూ నాంపల్లి కోర్టు న్యాయమూర్తి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు, గత ఐదు రోజులుగా వీరిద్దరినీ తమ కస్టడీలో ఉంచుకొని విచారించిన స్పెషల్‌టీం అధికారులు.. గడువు పూర్తి కావటంతో మధ్యాహ్నం కోర్టులో హాజరుపర్చారు. అనంతరం వారిద్దరికీ న్యాయమూర్తి జ్యుడీషియల్ రిమాండ్‌ను విధించారు. కాగా, తాము స్పెషల్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఎస్ఐబీ) ఓఎస్డీ ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే ఫోన్‌ట్యాపింగ్‌లకు పాల్పడినట్టు భుజంగరావు, తిరుపతన్న అంగీకరించారని కోర్టుకు సమర్పించిన వీరిద్దరి రిమాండ్ రిపోర్టులో దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
03-04-2024


## రోడ్డు పనులు నిలిపివేయడంతో జనాలకు ఇబ్బంది



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు రహదారి పనులు నిలవడం వలన రోడ్డు పై నీరు వేయక రోడ్డు మొత్తం దుమ్ము తో అటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దుమ్ము వల్లన ముందర ఉన్న వాహనాలు కూడా కనిపియట్లేదనీ వాహన దారులు ఆవేదన చెందుతున్నారు. వరి కోతలకు రావడం వల్ల వడ్ల సీజన్ కారణంగా రోడ్ల పై వాహనాలు ఎక్కువ అవడంతో రోడ్డు పై నీరు చల్లక దుమ్ము పెరిగింది. దీనివల్ల ఆరోగ్య సమస్యలు ఏర్పడు తున్నాయని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి రోడ్డు పై నీటి ట్యాంకర్ ద్వారా నీరు వేసి దుమ్ము నుండి కాపాడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# బోనస్ కోసం పోరుబాట రైతు ఉద్యమం చేపడతాం

- బోనస్ అమలు చేయని పక్షంలో 6వ తేదీన నిరసన దీక్షలు చేపడతాం
- జిల్లా మొత్తంలో 2600వేల ఎకరాలకు పంట నష్టం
- ఎకరానికి రూ.25వేల చొప్పున రైతుకు నష్టపరిహారం చెల్లించాలి
- నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

బోనస్ కోసం పోరాట రైతు ఉద్యమం చేపడతామని మాజీ ఎమ్మెల్యే, నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఉన్న మద్దతు ధరపై క్వింటాల్‌కు బోనస్ గా అదనంగా రూ. 500/- ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు దానిపై ఎలాంటి కార్యచరణ లేదని దీనిపై జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా తో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వీరితోపాటు జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీ గంగాధర్ గౌడ్, నగర మేయర్ నీతు కిరణ్, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు.. ప్రతి జిల్లాలో కొనసాగుతున్న వినతి పత్రాల అందజేత సందర్భంగా వరికి 500 బోనస్ ఎప్పుడు ఇస్తారని, ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ అమలుకు నోచుకోవడం లేదని, ఓ వైపు యాసంగి ధాన్యం కొనుగోళ్లు మొదలైనా బోనస్‌పై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయడం లేదన్నారు. ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఓ వైపు యాసంగి ధాన్యం కొనుగోళ్లు మొదలైనా బోనస్‌పై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయడం లేదని, ఇప్పటికే తాగునీరు, సాగునీరు, కరువై పంటలు జిల్లాలో 26000 వెయ్యి ఎకరాలు ఎండిపోతుంటే కనీసం బోనస్‌తోనైనా ఊరట లభిస్తుందనుకున్న రైతులకు నిరాశే మిగులుతున్నదన్నారు. ప్రతి ఎకరానికి 25 వేల రూపాయలు చొప్పున ఎండిపోయిన పంటలకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎండిపోయిన పంటలకు అధికారంలోకి రాగానే ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తామంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఊదరగొట్టిన కాంగ్రెస్ పార్టీ తీరా అధికారంలోకి వచ్చాక ఆ హామీపై నోరుమెదపడం లేదన్నారు. దీంతో రైతులు రూ. 500 బోనస్, సమయానికి రావలసిన రైతుబంధు నిధులు ఎక్కడ కూడా సరైన సమయంలో అందడం లేదన్నారు. నేటి వరకు 5 ఎకరాలు ఉన్న రైతులకే చెల్లించారని, మిగతా వారి పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తూ ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని దొంగ అబద్ధాలు, దొంగ హామీలు ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ వెంటనే మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం అమలు చేయక పోతే ఈనెల 6న రైతులతో కలిసి ఉద్యమంగా నిరసన దీక్షలు చేపడతాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా, జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీ గంగాధర్ గౌడ్, నగర మేయర్ నీతు కిరణ్, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్, గడ్డం సుమనారెడ్డి, వివిధ మండల జడ్పిటిసిలు, ఎంపీపీలు, రైతు నాయకులు, బీఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలింగ్ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**పి.ఓ, ఏ.పీ.ఓల శిక్షణ తరగతుల్లో కలెక్టర్**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**



ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి మే 13 న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లచే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫెలిసిటేషన్ సెంటర్లు, పీ.ఓలు, ఏ.పీ.ఓలకు అందిస్తున్న హ్యాండ్ బుక్, శిక్షణ ఇస్తున్న తీరును పరిశీలించారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పోలింగ్ విధులు నిర్వర్తించిన సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదుర్కొన్న పరిస్థితుల గురించి పలువురి నుంచి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీ.ఓలు, ఏ.పీ.ఓ లను ఉద్దేశించి కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఇదివరకు ఎన్నికల విధులు నిర్వర్తించిన వారు సైతం ట్రైనింగ్ క్లాసులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి తెలుసుకోవాలని సూచించారు. పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి క్లుప్తంగా వివరించారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. కొందరు పి.ఓ లు శిక్షణకు రాకుండా అంతా తమకు తెలిసిందేనని అతి విశ్వాసంతో తప్పులు చేస్తారని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు ఈ.వి.ఎం లు తీసుకొని పోలింగ్ డే పూర్తయిన తర్వాత సాయంత్రం కాగానే తిరిగి ఇవ్వవలసిన బాధ్యత పి.ఓ లేదన్నారు. పొలిటికల్ ఏజెంట్ మిమ్ములను ప్రశ్నించే అవకాశం ఉంటుంది. దానికి సమాధానం చెప్పాల్సింది పి.ఓ అధికారిదే పూర్తి బాధ్యత, పోలింగ్ డే రోజు మీరే బాస్ ఎవ్వరికీ బాధ్యత ఉండదని, పోల్ తర్వాత రిపోర్ట్ తయారు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

## నవజాత శిశువు నుంచి 5 సం.లోపు గుర్తించి చికిత్స అందిస్తే ఆటిజం బారిన పడకుండా చూడవచ్చు

**ప్రముఖ మానసిక వైద్య నిధులలో డాక్టర్ ఆకుల విశాల్**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



పిల్లల్లో బుద్ధి మాంద్యం పదేపదే మాట్లాడడం సరిగ్గా మాట్లాడ లేకపోవడమే అటిజం లక్షణాలని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల విశాల్ అన్నారు. నవజాత శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు గుర్తించి సరైన చికిత్స అందించినట్లయితే వారు అటిజం బారిన పడకుండా చూడవచ్చని అటిజం బారిన తల్లిదండ్రులకు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాల, ఇండియన్ సైకియాట్రిస్ట్ అసోసియేషన్, తెలంగాణ మెంటల్ హెల్త్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ అటిజం అవగాహన దినోత్సవాన్ని స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, కార్యదర్శి సిద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల విశాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల విశాల్ మాట్లాడుతూ.. నవజాత శిశువు నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో మాటలు సరిగ్గా రాకపోవడం బుద్ధి మాంద్యం, పదేపదే మాట్లాడడం, విచిత్రంగా ప్రవర్తించడం లాంటి లక్షణాలు ఉండడాన్ని అటిజం బారిన పడ్డ పిల్లలుగా గుర్తించడం జరుగుతుందన్నారు. అయితే ఈ అటిజం బారిన పడడానికి చాలా రకాల కారణాలు ఉంటాయని ఆయన చెప్పారు. మహిళలు గర్భంతో ఉన్న సమయంలో సరైన పోషకాహారం తీసుకోకపోవడం, సరైన మందులు వాడకపోవడం, శరీరానికి పోషకాహారాలు లేని అనవసర ఆహార పదార్థాలు తీసుకోవడం, మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల పుట్టబోయే పిల్లలు ఆర్టిజమ్ బారిన పడతారని చెప్పారు. తల్లిదండ్రులు చిన్నప్పుడే ఈ విషయాన్ని గమనించి వారికి సరైన పోషక ఆహారం ఇవ్వడం, వారిని ప్రోత్సహించే విధంగా వైద్యుల సలహాలతో ముందుకు వెళ్లితే వారు ఉన్నత స్థాయికి ఎదగగలరని తెలిపారు. ఇప్పటికే ఎంతోమంది అటిజం బారిన పడినా ఏదోరంగంలో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందారని వారు చెప్పారు. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ అధికారి రసూల్ బి మాట్లాడుతూ.. ఆర్టిజం బారిన పడ్డ వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలా పిల్లలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి మానసిక వైద్యులు డాక్టర్ ఆకుల విశాల్ విషయాలు క్లుప్తంగా వివరించడం ఎంతో అభినందనీయమన్నారు. త్వరలో అటిజం బారిన పడ్డ పిల్లలకు వారి తల్లిదండ్రులకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అటిజం పట్ల అవగాహన కల్పించేందుకు సహకారం అందించాలని వైద్యులు డాక్టర్ విశాల్ ను కోరారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ విద్యార్థులు, అటిజం భారిన పడిన పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామాలలో మిషన్ భగీరథ నీటి సరఫరా పనితీరు తనిఖీ

**విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖలీల్ హైమద్**

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**





ఎడపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో తాగునీటి కొరత లేకుండా మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు కుళాయిలకు తాగునీరు అందించడం జరుగుతుందని మిషన్ భగీరథ విజిలెన్స్ క్వాలిటి కంట్రోల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీమ్ అధికారి ఖలీల్ హైమద్ అన్నారు. మండలంలోని బాపూనగర్, జమలం, దుబ్బాతాండా, బ్రాహ్మణపల్లి, గ్రామాలలో మిషన్ భగీరథ నీటి సరఫరా పనితీరును విజిలెన్స్ అధికారి తనిఖీ చేశారు. గ్రామాలలో వాటర్ ట్యాంక్ ల వద్దకు వెళ్లి మిషన్ భగీరథ నుండి ట్యాంక్ లోకి నీరు ఏమేరకు వస్తున్నా యని గ్రామానికి నీటీ సరఫరా జరుగుతుందా,ప్రజలకు నీరు సరిపోతుందా లేదా అని ఆయన పూర్తి పరిశీలన చెశారు.ఈ సందర్బంగా ఖలీల్ హైమద్ మాట్లాడుతూ... ప్రతి నెల నాలుగుసార్లు వారానికొకసారి మిషన్ భగీరథ నీటి సరఫరా తీరును చెక్ చేయడం జరుగుతుంది అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామంలో ప్రజలకు రెండు సమయాలలో ఉదయం, సాయంత్రం నీళ్లు సరఫరా చేయాలనీ కార్యదర్శులకు, వాటర్ మెన్ లకు సూచించడం జరిగిందని అన్నారు. అలాగే వారానికొకసారి ట్యాంక్ లను శుభ్రం చేస్తూ క్లోరినేషన్ చేయాలన్నారు. కొన్ని గ్రామాలకు నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని స్థానిక గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకురాగా వాటి సమస్య పాటిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామాని ఇటువంటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ఉన్నత అధికారులకు నివేదిస్తామని అయన పేర్కొన్నారు. దుబ్బా తాండలో తాగు నీటి సమస్య ఉన్నదని ఒక వాటర్ ట్యాంక్ కు నీరు అందడం లేదనికారణం ఏంటంటే పైప్ లీకేజిలిలు ఉన్నాయని, దాంతో ట్యాంక్ లోకి నీరు చేరడంలేదని కార్యదర్శి సాయికుమార్ తెలిపారు.పైపు లైన్ లైకజ్‌లు మరమ్మతులు చేపట్టి ట్యాంక్ లోకి నీటిని నింపుతామని ప్రజలకు మిషన్ భగీరథ నీటిని అంది స్తామని కార్యదర్శి తెలుపడం జరిగిందని విజిలెన్స్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ గబ్బర్ సింగ్, సెక్రటరీ సాయి కుమార్,వాటర్ మెన్ సర్దార్,వినోద్, తదితరులు ఉన్నారు.

## రాణాకలాన్,కుర్నాపల్లి, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం

**సొసైటీ కార్యదర్శి రాజారాం..**

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



ఎడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రాణాకలాన్, కుర్నాపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం సొసైటీ కార్యదర్శి రాజారాం ప్రారంభించారు. రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఎడపల్లి సొసైటీ కార్యదర్శి రాజరాం అన్నారు.ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ మల్కారెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మడం ద్వారా మధ్యవర్తుల ప్రమేయాన్ని నిరోధించి కనీస మద్దతు ధర పొందొచ్చని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2203 లు, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2183లుగా మద్దతు ధర ప్రభుత్వం కల్పించ్చిందన్నారు. ఎడపల్లి సొసైటీ పరిధిలోని రాణాకలాన్, కుర్నాపల్లి, మంగల్ పాడ్ గ్రామాలలో రూర్బాన్ పథకం నిధులతో నిర్మించిన గోదాంలను తమ సొసైటీకి అప్పగించడం జరిగింది అని అన్నారు.ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చొరువ తీసుకొని కలెక్టర్ తో మాట్లాడి గోదాంలను ఎడపల్లి సొసైటీకి అప్పగించి నందున తాను,తమ సొసైటీ పాలకవర్గం,రైతుల తరపున వారికి ప్రత్యేక ధన్యవాదములు,కృతజ్ఞతలు తెలుపుకుం టున్నామని చైర్మన్ మల్కారెడ్డి తెలిపారు.ఈకార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గాంధారి అనిల్ రెడ్డి, డైరెక్టర్లు కాపులక్మి, కమలాకర్ రెడ్డి,రాంరెడ్డి,పరశురామ్ గౌడ్,కృష్ణ రెడ్డి,సుమన్,రైతులు రవీందర్ గౌడ్,బిళ్ళ అనీల్, రాజగౌడ్,కాపు మల్లేశం,సొసైటీ సిబ్బంది జగన్,బాలు, తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో బిజెపి నాయకుల సమావేశం

**వలస నాయకుల పెత్తనంపై స్థానిక బిజెపి సీనియర్ నాయకులు ఆగ్రహం**

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



భారతీయ జనతా పార్టీ బాన్సువాడ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశం లో అసెంబ్లీ ఇన్చార్జి కన్వీనర్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికల్లో బాన్సువాడ నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి వచ్చినటువంటి వ్యక్తులు పార్టీని తప్పుదోవ పట్టిస్తూ, కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అక్క అరుణతార ని తన రాజకీయ పావుగా వాడి ఆమె అమాయకత్వాన్ని అలుసుగా తీసుకొని నియోజకవర్గంలో రాష్ట్ర పార్టీ ఆదేశాలు లేకుండానే స్థానికంగా బాధ్యతలని నియమించడం జరుగుతుందని అన్నారు. మొన్నటి ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో స్థానికేతరులను తీసుకువచ్చి, స్థానిక పార్టీ నాయకులను విస్మరిస్తూ తనకు సంబంధించిన స్థానికేతర నాయకులతో ఎన్నికలు జరిపించి, బాన్సువాడ నియోజకవర్గ నాయకులను అవమానపరచడమేమిటి అని ప్రశ్నించారు. అదేవిధంగా బాన్సువాడ నాయకుల పైన నిజామాబాదు నాయకుల పెత్తనం ఏమిటని అడిగారు. ఏళ్ల తరబడి పార్టీని నమ్ముకుని నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు చేసిన అరాచకాలను తట్టుకొని, ఎన్ని కేసుల పాలై న, జైళ్ళ పాలైన, ప్రలోభాలు పెట్టిన లొంగకుండా పార్టీని కాపాడినటువంటి స్థానిక నాయకులను విస్మరించి తన అడుగులకు మడుగులోత్తుతున్న కొంతమంది ద్వితీయ శ్రేణి నాయకులను పట్టుకొని పార్టీలో బాధ్యతలని అప్పజెప్పి, కష్టపడి పనిచేసే పార్టీ సీనియర్ నాయకులపై నిన్న మొన్న వచ్చిన వీళ్ళ పెత్తనం ఏమిటని ప్రశ్నించారు? ఎమ్మెల్యే ఎన్నికల్లో భాగంగా బాన్సువాడ ప్రభారిగా పనిచేస్తున్నటువంటి వ్యక్తిని పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంచుతూ, ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇస్తా రీతిన నియామకాలు చేపడుతూ, అవమానపరుస్తున్నారని స్థానిక నాయకుల అభిప్రాయము తీసుకోకుండా, కనీస సమాచారం ఇవ్వకుండా, మండల స్థాయి నియామకాలు చేపట్టడం సరికాదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పైన నిరంతరం పోరాటం చేస్తూ, పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లిన స్థానిక ప్రజాప్రతినిధులను, సీనియర్ నాయకులను, కోరు కమిటీ సభ్యులను సంప్రదించకుండా నియామకాలు చేపట్టడం సరికాదని, రాష్ట్ర పార్టీ నాయకత్వానికి ఈ విషయాన్ని తెలియపరచడం జరిగిందన్నారు. రాష్ట్ర నాయకత్వం బదులిస్తూ ఈ మధ్యన నియోజకవర్గం స్థాయిలో రాష్ట్ర పార్టీ ఎలాంటి నియామకాలుగాని, మార్పులు గాని, చేపట్టలేదని ఇంతకు ముందు ఉన్న బాధ్యులనే ఎంపీ ఎన్నికల్లో కొనసాగించాలని తెలియజేయడం జరిగింద న్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు అర్షపల్లి సాయి రెడ్డి, దావుగారి డాక్కయ్య లు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం బాన్సువాడ నియోజకవర్గంలో అసెంబ్లీ కన్వీనర్, కో కన్వీనర్ లను నియమించలేదని, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఇంచార్జ్ కన్వీనర్ గా పనిచేసిన, కో కన్వీనర్ భూపాల్ రెడ్డి నూతన రాష్ట్ర కార్యవర్గం ఏర్పడినంతవరకు బాన్సువాడ అసెంబ్లీ ఇన్చార్జి కన్వీనర్ గా కొనసాగుతాకల రని, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, పార్టీ కార్యక ర్తలు ఈ విషయాన్నిఅసెంబ్లీ జాయింట్ కన్వీనర్ భూపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ డాకయ్య,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి, మొస్రా ఉపసర్పంచ్ సుదర్శన్ గౌడ్,మహిళ మోర్చ జ్యోతి,మాజీ బన్స్వాడ మండల అధ్యక్షులు సాయిబాబా,మండల ప్రధాన కార్యదర్శి పబ్బశేకర్,చీకట్ల రాజు,రాజసింగ్, శ్యామ్, వినోద్, నాగరాజు, .శ్రీనివాస్, సాయిరాం,శ్రీహరి, శ్రీనివాస్రెడ్డి, అభిలాష్, గణేశ్, సిద్ధార్థ, నవీన్రెడ్డి, పోతరాజు, వెంకటరెడ్డి, కార్యకర్తలు , తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
03-04-2024



# ఎన్నికల హామీలు నెరవేర్చలేని అసమర్థ బిజెపి ప్రభుత్వం



- సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బూటకపు హామీ
- ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి అమ్మకానికి పెట్టింది ఎన్డీయే ప్రభుత్వం
- నల్ల ధనాన్ని వెలికి తీసి ప్రతి పేదవాడి అకౌంట్లో రూ.15 లక్షల హామీ అటకెక్కింది
- పెద్ద నోట్ల రద్దుతో కూడా అవినీతి నిర్మూలించలేని చేతగాని కేంద్ర ప్రభుత్వం
- పెద్ద నోట్ల రద్దుతో నల్లధనం వైట్ మనిగా మార్చుకునే ప్రత్యామ్నాయ మార్గం
- కరీంనగర్ మాదిరిగా నిజామాబాదును స్మార్ట్ సిటీ గా గుర్తింపు తీసుకొస్తాం
- 2025 చివరి నాటికి మూతబడిన చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తాం
- విలేకరుల సమావేశంలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఎన్నికలకు ముందు బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేని చేతగాని ప్రభుత్వం అని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి జీవన్ రెడ్డి ఆరోపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువతను కేంద్ర ప్రభుత్వం మభ్యపెట్టిందన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి అమ్మకానికి పెట్టింది ఎన్డీఏ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ఇకపోతే నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి పేదవాడి ఖాతాలో 15 లక్షల రూపాయలు జమ చేస్తానన్న కేంద్రం నయా పైసా కూడా వారి ఖాతాలో జమ చేసిన దాఖలాలు లేవన్నారు. అంతేకాకుండా పెద్ద నోట్ల రద్దుతో అవినీతిని నిర్మూలిస్తామని కొత్త ఒడంబడికకు తెరలేపిన కేంద్రం పెద్ద నోట్ల రద్దుతో నల్లధనం వైట్ మనీగా మార్చుకునే సరికొత్త మార్గాన్ని ఎంచుకుందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా మన భారత దేశంలో అన్నదాతలైన రైతాంగాన్ని ప్రోత్సహించాల్సిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ రాజధానిలో రైతులను రోడ్డున పడేసిన దుస్థితిని తీసుకొచ్చిన ఘనత వారికే దక్కుతుందన్నారు. రైతుకు మద్దతు ధర కల్పించడం ప్రభుత్వం బాధ్యత అని, దానికి చట్టబద్ధత కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు. రైతులకు రుణాలు మాఫీ చేస్తే సోమరిపోతులు అవుతారని అంటున్న మోడీ ప్రభుత్వం బడా వ్యాపారులకు యన్పియే అకౌంట్ల పేరుతో ఎందుకు రుణాలు మాఫీ చేసిందని ప్రశ్నించారు. గతంలో యూపీఏ ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేసిందని, ప్రస్తుతం వ్యవసాయ కూలీలకు పని కల్పించే విధంగా ఉపాధి హామీ పనిని వ్యవసాయానికి అనుసంధానం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రణాళిక రూపొందిస్తుంది ఆయన అన్నారు. అదేవిధంగా కేంద్రంలో అధికారంలోకి రాగానే దేశం మొత్తం రైతు రుణాలు మాఫీ చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రణాళిక రూపొందిస్తుందన్నారు. 2014లో అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ 105 డాలర్లు వుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పెట్రోల్ ను 60 రూపాయలకు ఇచ్చిందని, ఇప్పుడు అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ 75 డాలర్లకు పడిపోయిన బిజెపి ప్రభుత్వం పెట్రోల్ ను 110 రూపాయలకు పెంచిందని, తద్వారా నిత్యవసర వస్తువుల ధర పెరిగిందని ఆయన అన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసిందని, ఎలెక్టోరల్ బాండ్ పేరుతో వేల కోట్ల అవినీతికి పాల్పడిందని, జాతీయ స్థాయిలో మార్పు రావాలని రెండు పర్యాయాలు అధికారంలో వున్న ఎన్డీయే ప్రభుత్వం దేశాన్ని ప్రైవేట్ పరం చేసిందని, రైల్వేలు, రోడ్లు ప్రైవేటీకరణ చేసిందని ఆయన విరుచుకు పడ్డారు. 2001లో చంద్రబాబు షుగర్ ఫ్యాక్టరిని ప్రైవేట్ వ్యక్తులకు అమ్మితే 2015లో కవిత వున్న చక్కెర ఫ్యాక్టరీలు ముసేయించిందన్నారు. అయితే అరవింద్ పసుపు బోర్డుకు బాండ్ పేపర్ రాసి మోసం చేశాడని, నరేంద్ర మోడీ పసుపు బోర్డుకు జీవో ఇచ్చి అరు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారో విది విధానాలు తెలియజేయలేదన్నారు. పసుపునకు ధర లేక పసుపు సాగు విస్తీర్ణం తగ్గిందని, కేంద్ర ప్రభుత్వం పసుపుకు మద్దతు ధర ఇవ్వడంలో విఫలం అయిందని ఆయన అన్నారు. అధికారంలోకి రాగానే పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో బోధన్, మెట్ పల్లీ షుగర్ ఫ్యాక్టరీలు సందర్శించడం జరిగిందన్నారు. 2025 చివరి నాటికి మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలు తెరిపించడం జరుగుతుందని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం బీడీలు చేసే ఆడబిడ్డలకు 2014 కట్ ఆఫ్ డేట్ పెట్టి పింఛం ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి కట్ ఆఫ్ డేట్ లేకుండా ప్రతి ఒక్క బీడీలు చేసే ఆడబిడ్డలకు పింఛం అందిస్తుందని ఆయన తెలిపారు. కరీంనగర్ స్మార్ట్ సిటీగా గుర్తింపు పొందిన విధంగా నిజామాబాద్ కూడా స్మార్ట్ సిటీగా గుర్తింపు పొందే విధంగా ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తామని విద్య, వైద్య, ఉపాధి పరంగా మెరుగైన వసతులు కల్పించే ముందుకు వెళ్తామని, నిజామాబాద్ నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. విద్యార్థులకు అండగా, ఉద్యోగులకు అండగా, నిరుద్యోగులకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగేష్ రెడ్డి, ఎన్ ఎస్ యు వై అధ్యక్షుడు వేణు రాజ్, రత్నాకర్, అంతిరెడ్డీ రాజారెడ్డి, అవెజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాపన మహెూత్సవాల సందర్భంగా యాగశాల ప్రవేశం, విగ్రహాల ఊరేగింపు..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ కేంద్రంలో శ్రీ లక్ష్మణ, సహిత సీతారామాంజనేయ స్వామి దేవత విగ్రహ ప్రతిష్టాపన సందర్భముగ, మంగళవారం యాగశాల ప్రవేశం,ముఖ్యపూజ కార్యక్రమాలు, పండితులు శ్రీ కుప్పాజగన్నాథశర్మ, శ్రీ నర్సింల సురేష్ శాస్త్రి, రవిశాస్త్రి జరిపించారు.. సాయంత్రం విగ్రహాల ఊరేగింపు డిజె పాటలతో మంగళ హారతులతో కనుల పండుగ విఠలేశ్వర మందిరమునుండి రామాలయమువరకు కొనసాగింది. ఉదయం గం 8-05 నిమిషాలకు గణపతి ప్రార్తన, శాంతి పాఠము, సర్వదేవత ప్రార్థన, సంకల్పము, గణపతిపూజ, గోపూజ, పుణ్యాహవచాము, ఉదయ శాంతి పారాయణం, పంచగవ్య ప్రాచనము, దీక్షదారణ, ఋత్విగ్వరణము, నాందీ దేవతాహ్వానము, ద్వారాపూజ,షాడషస్తంభం, దేవతాహావ్వనము, యాగశాలప్రవేశము, ధ్వజారోన, నవగ్రహ మాతృయోగిని, వాస్తు క్షేత్ర పాలకసహిత, సర్వతోభద్ర మండప స్థాపన, ఆవాహన షోడపషోర పూజ, అంకురారోహనం, అరణీమథనం, అగ్ని ప్రతిష్ట, గణపతి హావనం,ఆవాహిత దేవతాహెూమం, నివేదన, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, గావించారు . అలాగే సాయంత్రం గం 5-05 నిమిషాలనుండి, విగ్రహాలఊరేగింపు, శ్రీ విఠలేశ్వర ఆలయం నుండి మాతల మంగళ హారతులతో, తదుపరి ఆవాహిత దేవతా సాయంకాల, ప్రదోశకాలపూజ, యంత్రశుద్ధి, జలాదివాసం, నీరాజనం, మంత్రపుష్పం, వేదస్వస్తీ,తీర్థ ప్రసాధన గావించారు. కార్యక్రమములో అధికసంఖ్యలో సుహాసినులు,, మంగళహారతులు చేతభూని శ్రీరాముని సీత లక్ష్మణ హనుమంతుని విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చారు. అధికసంఖ్యలో యువత అలాగే రామాలయకమిటి. విడిసి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# చెట్టును డీ కొట్టిన కారు..

## ఒకరు మృతి.. ముగ్గురికి తీవ్ర గాయాలు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నవీపేట్ మండలంలోని జగ్గారావు ఫారం వద్ద కారు చెట్టుకు ఢీ కొట్టడంతో మహిళ ఘటనా స్థలంలో మృతి చెందగా ముగ్గురికి త్రీవ గాయాలయ్యాయి. స్థానికుల వివరాలిలా ఉన్నాయి.. నిజామాబా ద్ పట్టణం కోటగల్లికి చెందిన కొందరు కారం పొడి కొరకు ఉదయం నిజామాబాద్ నుండి ధర్మాబాద్ కు వెల్లి కారం తీసుకొని తిరుగు ప్రయాణంలో వస్తుండగా జగ్గారావు ఫారం వద్ద కారు స్టీరింగ్ లాక్ కావడంతో కారు చెట్టుకు బలంగా ఢీకొనడంతో కారు డ్రైవర్ సుదర్శన్ భార్య సులోచన అక్కడి అక్కడే మృతి చెందింది. వారితో ప్రయాణిస్తున్న అనిత, సునీత, కవితలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన స్థలం వద్ద పొలం పనులు చేస్తున్న కొందరు స్థానికులు గమనించి 108కి ఫోన్ చేయడంతో ఘటనా స్థలానికి అంబులెన్సులు వచ్చి మృతదేహాన్ని, క్షతగాత్రులను వారికి నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఘనంగా శ్రీ కనక దుర్గాదేవి నూతన ఆలయం (41 రోజులు) మండలి ఉత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సంగమేశ్వర కాలనీలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ కనక దుర్గాదేవి ఆలయం (41 రోజుల) మండలి కాలం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకాలు చేపట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కాశి సంతోష్ శర్మ, మఠం సంగమేశ్వరప్ప, విజయ పంతులు మం త్రో చరణాల నడుమ పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ధర్మకర్త పోచారం శంబురెడ్డి కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం హనుమాన్ దీక్ష స్వాములకు, అమ్మవారి భక్తులకు, అన్న ప్రసాదం సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కనక దుర్గాదేవి ఆలయం గౌరవ అధ్యక్షుడు మామిళ్ల రాజు గురుస్వామి, కార్యనిర్వాహక అధ్యక్షుడు అంబిలి పూర్ రాజు గురుస్వామి, కార్యదర్శి గూడ శ్రీనివాస్, కోశాధికారి బత్తిని విట్టల్, తోపాటు ఆలయ కమిటీ ప్రతినిధులు పుట్టిస్తాయిలు, సంగీత విజయ్ కుమార్, దావు గారి విట్టల్, పెయింటర్ ఇందూరి శ్రీనివాస్, మంద గొల్ల భాగయ్య, మగ్గిడి రాఘవేంద్ర, గంధం సాయిలు, కట్టాల సంపత్ గౌడ్, గుండె కోయల్ కర్ బలరాం తోపాటు హనుమాన్ మాల ధరించిన స్వాములు, అమ్మవారి భక్తులు, అమ్మ స్వాములు, కాలనీవాసులు, తదితరులు, భారీ సంఖ్యలో హాజరై తీర్థ, ప్రసాద, నైవేద్యాలతో పాటు భిక్షను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# నీటి సమస్యకు పరిష్కారం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని బాగిర్తి పల్లె గ్రామంలో నీటి సమస్య పరిష్కరించినట్లు గ్రామ బిజెపి అధ్యక్షుడు యాదగిరి తెలిపారు. గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో సమస్యలను ప్రజాపతినిధుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. వెంటనే వారు స్పందించి బోర్ మోటర్ పంపించగా గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించినట్లు పేర్కొన్నారు.



# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు కావాలి ఆహ్వాన పత్రం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో కాళికాదేవి విగ్రహ ప్రతిష్ట స్థాపన కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని కోరారు. ఈ మేరకు విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈనెల 4వ తేదీన పెద్ద మల్లారెడ్డి గ్రామంలో కాళికాదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు తెలిపారు.

# స్పాట్ వాల్యుయేషన్ నుంచి ప్రత్యేకంగా మినహాయింపు ఇవ్వాలి :పిఆర్టియు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

టెన్త్ క్లాస్ స్పాట్ వాల్యుయేషన్ నుంచి రిటైర్మెంట్ కు దగ్గరగా ఉపాధ్యాయులకు, ముస్లిం ఉపాధ్యాయులు రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్నందున వారికి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు స్పాట్ వాల్యుయేషన్ నుంచి ప్రత్యేకంగా మినహాయింపు ఇవ్వాలని, పిఆర్టియు జిల్లా శాఖ, జిల్లా విద్యాశాఖ అధికారిని ప్రత్యేకంగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యలమది వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు కట్ట శేఖర్ రావు, ఎం శంకర్ రావు, ఎండి ఉస్మానాలి, ప్రభాకర్ ,శ్రీరామ్ మూర్తి, సునీత, కమల, శ్రీదేవి ,నాగేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన సిబ్బందికి ఘనంగా వీడ్కోలు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ పోలీస్ శాఖలో మార్చ్ 31న పదవి విరమణ పొందిన పలువురిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఘనంగా వీడ్కోలు పలికారు. పోలీసు శాఖలో వివిధ విభాగాలలో పనిచేసిన వారిని గౌరవప్రదంగా సన్మానించారు. ఇందులో భాగంగా కమీషనరేట్ కార్యాలయంలో ఆఫీస్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తించిన దోమేవారు గోవింద్ నిజామాబాద్ పోలీస్ శాఖలో 39 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి పదవి విరమణ పొందారు. జి. శ్యామ్ సుందర్ రావ్ పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్సైగా 35 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి పదవి విరమణ పొందారు. ఎన్. గణేష్ ఎస్సైగా టౌన్ 6 పి.యస్ లో 41 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి పదవి విరమణ పొందినారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ చేతుల మీదుగా శాలువలతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ సర్టిఫికేట్, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి, ఎలాంటి రిమార్కు లేకుండా పదవివిరమణ చేయడం ఎంతో గోప్ప విషయమని ప్రశంసించారు. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని మీరు డిపార్టుమెంట్ కు చేసిన సేవలు ఎంతో ఘననీయమని, పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చినా మీకు ఎల్లవేళల సహాయపడుతామని, మీరు మీ కుటుంభ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తుభాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీశంకర్, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షకీల్ పాషా, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
03-04-2024


## నెలవారి సమీక్ష ఆశా డే

**డాక్టర్ అల్తాఫ్**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ప్రతి నెల ఆశా డే లో భాగంగా చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలవారి సమీక్ష చేయడం జరిగింది. ఈ నెలలో గర్భిణి స్త్రీలు త్వరగా నమోదు చేసే విధంగా సమీక్షను నిర్వహించడం జరిగినది. అదేవిధంగా ఎండ తీవ్రత ఉన్న కారణంగా మండలంలోని ప్రజలందరికీ సూచనలు ఇచ్చినారు వడదెబ్బ తగు జాగ్రత్తలు వడదెబ్బ తగలకుండా ప్రజలందరూ పనులుంటే ఉదయం 11 లోపు సాయంత్రం నాలుగు గంటల తర్వాత బయటికి వెళ్లేటప్పుడు గొడుగు కళ్ళజోడు టోపీ తెల్లని వస్తువులు ధరించి ద్రవపదార్థాలు ఎక్కువ తీసుకునే విధంగా ఆరోగ్య విద్య చెప్పియున్నారు మండలంలోని సిబ్బంది అందరికీ చిక్కిన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది .అదేవిధంగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పినారు. ఈ ఏ కొద్దిగా వడదెబ్బ తగిలిన వడదెబ్బ యొక్క లక్షణాలు అంటే కళ్ళు తిరగడం విరేచనాలు, వాంతులు అధికమైన జ్వరం మొదలైన లక్షణాలు ఉంటాయని వివరించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ అల్తాఫ్ ,మండల మండల పల్లె దన డాక్టర్లు, సూపర్వైజర్లు ,వీరేందర్ పండరీబాయి ,కృష్ణారావు మరియు మండల వైద్య సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# వరి ధాన్యానికి బోనస్‌గా క్వింటాల్ కు రూ.500లు చెల్లించాలి

**కలెక్టరేట్ కు బారాసా నాయకుల వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలు మరియు రైతులకు వరి ధాన్యానికి బోనస్‌గా క్వింటాల్ కు రూ. 500లు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని కలిసి వినతిపత్రం అందజేసిన బారాస పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతుల బృందం.మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలోని ఈ బృందంలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హన్మంత్ షిండే, జహీరాబాద్ పార్లమెంట్ బారాస అభ్యర్థి గాలి అనిల్ కుమార్ , జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు డి అంజిరెడ్డి, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు ఉన్నారుఈసందర్భంగా పోచారం మీడియాతో మాట్లాడుతూ... బారాస పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచన మేరకు ఈరోజు రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించాం.అధికారంలోకి వచ్చిన తరువాత 100 రోజుల్లో వరి ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర కంటే అదనంగా రూ. 500 ఇస్తామని కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలలో ఇది కూడా ఒకటి.కాంగ్రెస్ పార్టీ అలివికాని హామీలను ఇచ్చింది. రైతులను, పేదలను మోసం చేయడం సరి కాదు. వానాకాలం పంట పోయింది. అయినా ఎక్కడా బోనస్ ఇవ్వలేదు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీనే అడుగుతున్నాం.యాసంగి ధాన్యం కొనుగోలు కోసం నిన్నటి నుండి



ప్రభుత్వ మద్దతు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కాబట్టి కొనుగోలు చేస్తున్న ధాన్యానికి బోనస్ రూ. 500 చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ఒకవేళ మీరు బోనస్ చెల్లించకపోతే రైతులకు మద్దతుగా ఎప్రిల్ 6న ప్రతి నియోజకవర్గ కేంద్రంలో దీక్ష చేస్తాం.ప్రభుత్వం అప్పటికే దిగి రాకపోతే కొనుగోలు కేంద్రాల వద్ద నిరసనలు, ధర్నాలు చేస్తాం. అదేవిధంగా అకాల వర్షాలు, నీళ్ళు లేక ఎండిపోయి నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాలి.గత బారాస ప్రభుత్వంలో నష్టపోయిన రైతులను ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నాం.డిసెంబర్ 9న అధికారంలోకి రాగానే రుణ మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించారు. ఇప్పుడేమో ఎన్నికల కోడ్ అంటున్నారు.మీరు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి.ఇవన్నీ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఆడిన నాటకాలు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా స్పందించాలి.రైతులకు మేలు చేసిన పార్టీ బారాస. రైతుబంధు ఇచ్చాం, రైతుబీమా అమలు చేసాం. 24 గంటల కరంటు అందించాం.మేము ఎప్పుడు రైతులకు అండగా ఉంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బారాస ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

## పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

వేసవి ఎండలు మండుతున్నందున పశువుల ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకోవాలని,ఎండలో పశువులను మేతకు తీసుకెళ్ళవద్దని,ఎండలేని సమయంలో మాత్రమే పశువులను తీసుకెళ్లాలని నిజామాబాద్ జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జగన్నాథ చారి అన్నారు.ఎడపల్లి మండలంలోని ఎంఎస్సి ఫారం గ్రామంలో మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులలో గాలికుంటూ వ్యాధి నివారణ టీకా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈసందర్భంగా నిర్వహించిన గాలికుంటూ వ్యాధి నివారణ కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధకాధికారి డాక్టర్ జగన్నాథ చారి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేసవిలో పశువులు ఆరోగ్యంగా ఉండేందుకు పచ్చి గడ్డి వెయ్యాలని,తాగడానికి మంచి నీరు పెట్టాలని సూచించారు. పశువులు ఎండలో ఉండకుండా నీడ కల్పించాలని, మేతకు ఉదయం, సాయంత్రం పంపడం చేయాలి అని రైతులకు సూచించారు.పశువులకు గాలి కుంటూ వ్యాధి టీకాపై ప్రాముఖ్యత గురించి రైతులకు ఆయన వివరించారు. ఎంఎస్సి ఫారం గ్రామంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరంలో



215 పశువులకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరిగింది అని మండల పశువైద్యాధి కారి డాక్టర్. సందీప్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ బలిక్ హైమద్, మండల పశువైద్యాధికారి డాక్టర్.సందీప్ రెడ్డి, సిబ్బంది కళ్యాణి, శ్రీనివాస్, మంజు, ఖాసిమ్, గోపాలమిత్ర మారుతి,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏ. ఎస్. ఆర్. ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రం లో గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఏ .ఎస్. ఆర్. ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం భరతమాత ముద్దు బిడ్డ తొలి తెలుగు బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ నిజాం కోటలు బద్దలు కొట్టి,తెలంగాణ భూస్వాముల మీద ఒక్కడిగా పోరాటం చేసి గోల్కొండ కోటలో బహుజన జెండా ఎగురవేసి, అన్ని వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన చేసిన పోరాటాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బంగారు రవి,ఫౌండేషన్ జిల్లా నాయకులు వస్సి,కల్లేటి సాయిలు,సభ్యులు కుమ్మరి సాయి కుమార్, నక్క విజయ్ కుమార్, ముజ్జు,సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పేరుతో రైతులకు మోసం

**బిఆర్ఎస్ వై నాయకుడు ఉప్పు కృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థ నారాయణపురం



డిసెంబరు 9 లోపు రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తానన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీని అమలు చేయాలని రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాను.చాలామంది రైతులు పెట్టుబడి కోసం బ్యాంకుల నుంచి రుణాలు తెచ్చారని అవి సకాలంలో చెల్లించకపోవడంతో బ్యాంకర్లు ఒత్తిడి తెస్తున్నారని నోటీసులు పంపడం ఇండ్ల మీదికి అధికారులను పంపడం లాంటి కార్యక్రమాలు చేస్తున్నారని రైతులు భయాందోళన పెరిగి మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తక్షణమే రెండు లక్షల రుణమాఫీపై ప్రకటన చేయాలని అదే విధంగా బ్యాంకర్లు రైతుల జోలికి వెళ్లకుండా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. బోనస్ 500₹ ఇస్తామని ఎన్నికల హామీలో ప్రకటన చేశారని ఈ పంట నుంచి దాన్ని వర్తింపచేయాలని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కొనుగోలు కేంద్రాలలో మంచినీటి సౌకర్యం చలువ పందిళ్లు వేయాలని డిమాండ్ చూస్తున్నాము

## రెండో రోజు కొనసాగిన ఎన్నికల అధికారుల శిక్షణ తరగతులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రానికి అతి సమీపంలో ఉన్న ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండో రోజు మంగళవారం సైతం ఎన్నికల అధికారులకు శిక్షణ తరగతులు నిర్వ హించారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. రాబోయే రోజులు నిర్వహించే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగే లా అవసరమగు శిక్షణ అధికారులకు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులతో పాటు ఇతర సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ మూర్తి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మహా దేవ్ లక్ష్మీనారాయణ మూర్తి, ఉపాధ్యక్షుడిగా ర్యాల మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎంఏ ఖలీల్ లను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మూర్తి మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేస్తానని, తనను నమ్మి అధ్యక్షుడిగా ఎన్నుకున్న సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ బార్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సును అంగన్వాడీ టీచర్ ఏర్పాటుచేసిన ఇట్టి సదస్సులో గ్రామపంచాయతీ ఈవో లక్ష్మి, సూచనలు ఇచ్చారు. అంగన్వాడీ టీచర్లు రాజమణి, సబిత, పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయురాలు సంధ్య, సి అర్ పి ఈశ్వర్, భాజా భజంత్రీ ల అధ్యక్షులు బిక్షపతి, పెద్దలు స్వామి, రాములు, సీఏలు రజిత గ్రామ మహిళా సంఘం కార్యకర్తలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి ఉప్పల లింగస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపూర్



నారాయణపురం గ్రామానికి చెందిన రాచకొండ సత్తయ్య మృతి చెందడం తో కాంగ్రెస్ పార్టీ పక్షాన పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడంతో ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి రూ. 5000 కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి రూ. .5000 లను ఆకుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నర్సింహా, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాచకొండ రమేష్ బాబు, పున్నం యాదగిరి, గోల్కొండ అంజయ్య, రాచకొండ లక్ష్మణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయం వద్ద ఘనంగా అగ్నిగుండాలు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండల కేంద్రంలో జరుగుతున్న సిద్ధరామేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా అగ్నిగుండాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద పలువురు భక్తులు అగ్ని గుండాలల్లో నడిచారు. ప్రతి ఏడాది స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా మామ నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు.



TIMES OF VARTHA (03-04-24)_times of varha main (13-2).qxd 4/3/2024 8:03 AM Page 5



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్
# ఆశయ సాధనకు యువత పునరంకితం కావాలి

**పరిటాల రవి గౌడ్**

**సర్వాయి పాపన్న యువసేన జాతీయ కన్వీనర్**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



నిజమైన స్నేహానికి ప్రతిరూపం, యువతకు ఆదర్శం, మత సామరస్యానికి ప్రతీకైన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి యువత ఆదర్శంగా తీసుకుని బహుజన రాజ్యా స్థాపనా కోసం నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్, పాపన్న యువసేన జాతీయ కన్వీనర్ పరిటాల రవి గౌడ్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక భువనగిరి ఏకశిలా కోటలో జరిగిన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న గౌడ్ ఆగస్టు 18 1650 లో ఖిలాషాపూర్, రఘునాథ పల్లి మండలం,పూర్వపు వరంగల్ జిల్లా ప్రస్తుతం జంగామజిల్లా లో జన్మించాడు. తాను నిర్మించుకున్నా గెరిల్లా సైన్యంతో దాదాపు 20 కోటలను తన అధీనంలో తెచ్చుకున్నాడు. అతని ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు మొగలాయి తొత్తులు పని నా కుట్రలకు వీరోచితంగా విభేదించి 1700-1705 లో ఖిలాసాపూర్లో దుర్గాన్ని నిర్మించాడు. 12000 సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోట్లను జయించాడని పరిటాల రవి గౌడ్ వివరించారు. తాటికొండ కొల్లపాక చేర్యాల నుండి కరీంనగర్ జిల్లా లోని హుస్నాబాద్ హుజరాబాద్ వరకు తన సామ్రాజ్యాన్ని విస్తరింప చేశాడని ఉన్నారు. పాపన్న ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు అతను భువనగిరి కోట భువనగిరి కోట ఫౌజ్దార్ మిలిటరి గవర్నర్ సోదరి ని వివాహం చేసుకొన్న అనంతరం, భువనగిరి కోటను అతను రాజధానిగా చేసుకుని సుమారు 30 సంవత్సరాలు పరిపాలించి ఆయన మతసామరస్యానికి ప్రతీకుడైయ్యాడని పరిటాల రవి గౌడ్ వివరించారు. తదనంతరం గోల్కొండ కోట పై దండయాత్ర చేసి విజయం సాధించిన పాపన్న గౌడ్ బహుజన రాజ్యం జెండాను గోల్కొండ కోట పై ఎగురవేసాడని వారు తెలిపారు. గత పాలకులు సర్ధార్ సర్వాయి పాపన్న చరిత్రను కనుమరుగు చేసారని,ఆ చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించటానికి నేటి యువత కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో భువనగిరి మాజీ కౌన్సి సత్యనారాయణ, సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బత్తుల గణేష్ గౌడ్, ప్రజా సంఘాల నాయకులు ఎర్ర శివరాజ్, గోపరాజు వెంకటేష్, మధు,స్వామి, ఎర్రశివరాజ్, రాఘవపురం మాజీ సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో వృద్ధురాలికి తీవ్రగాయాలు

**చికిత్సనిమిత్తం పెద్దాసుపత్రికి తరలింపు**

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల గంగరమంద గ్రామంలో వరద్దురాలిపై విధికుక్కలు ముకుమ్మడిగా దాడి చేయటముతో తీవ్రగాయలైన సంఘటన వెలుగు చూసింది. స్థానికులు తెలిపినప్రకారం పూర్తి వివరాలు ఇలాయున్నాయి. గ్రామానికి చెందిన రాసాఅడెల్లి దేవదాసిని (వయస్సు 80 సంవత్సరాలు) అనే వృద్ధురాలు ఎండాకాలం కావడముతో ఎప్పటిలాగే ఆరుబయట నిద్రిస్తున్నది. సోమవారం రాత్రి, మంగళవారం ఉదయం 2 గంటల ప్రాంతములో, నిద్రిస్తున్న వృద్దురాలిపై విధికుక్కలు దాడి చేశాయని, తీవ్రగాయాలై,రక్తము మడుగులో పడియున్న వృద్దురాలిని స్థానికులు గమనించి, కేకలువేయాడముతో స్థానికులు 108 కి ఫోన్ చేసి చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. వృద్దురాలికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కూతుళు ,,యున్నారని గ్రామస్తులు తెలిపారు.

## భువనగిరి పార్లమెంటు అభ్యర్ధి క్యామ మల్లేష్‌నీ భారీ మెజారిటీతో గెలిపించాలి

**మునుగోడు శంకరన్న**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణ పురం బహుజన సమాజ్ పార్టీ నుండి భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరిన సందర్భంగా రాష్ట్ర నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు మునుగోడు శంకరన్న. ముందుగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు,సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి,ని ఆయన నివాసం లో కలిశారు,ఈ సందర్భంగా పార్టీలో చేరినందుకు అభినందించి, పార్టీ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ 100 రోజుల వైఫల్యాలను ప్రజలలోకి తీసుకెళ్ళి మన పార్టీ అభ్యర్ధి విజయానికి కృషి చేయాలని నిర్దేశించారు. అక్కడినుండి మునుగోడు మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఇంఛార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు,ఈ సందర్భంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీ నీ నమ్మి మోసపోయారనీ,వారిని చైతన్యం చేస్తూ బీసీ బిడ్డ క్యామ మల్లేష్,గెలుపు కొరకు మనందరం కలిసి పనిచేద్దామని తెలిపారు. అలాగే మునుగోడు ప్రజా సమస్యలపై గొంతవ్వాలన్నారు. భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్ ని వారి నివాసం లో కలిసి అభినందనలు తెలిపారు.మీ గెలుపు కోసం అన్ని వర్గాలను ఏకం చేసి ఒక బీసీ బిడ్డగా గెలుపు కొరకు పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బరిగెల అశోక్,మహిళా నాయకురాలు రాణి,గండు నాగేంద్ర బాబు, గడ్డం కృష్ణ, చిలకరాజు శివ,పూదరి అంజన్,గడ్డం ముత్యాలు, మహేందర్,సోషల్ మీడియా ఇంఛార్జి ఏర్పుల క్రాంతి, మొదలగువారు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




బాధ్యతాయుతంగా, నిబద్ధతతో పిఒ,ఏపిఒ, ఓపిఓలు ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని లిజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలోలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన విధులపై మాస్టర్ ట్రైనర్స్ చే నిర్వహించిన 2వ రోజు శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొని వారికి పి.పి.టి. ద్వారా శిక్షణా తరగతుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఓటింగ్ ప్రారంభంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మాక్ పోలింగ్ నిర్వహించే విధానం లో జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే సంభందిత పోలింగ్ అధికారులు ఫామ్ 22 ను క్లుప్తంగా ఒకటికి 10 సార్లు చదివి తప్పులు లేకుండా సరిచూసుకోవాలని అన్నారు ట్రైనింగ్ పొందే అధికారులు సందేహం ఉన్నట్లయితే వారికి మరొకసారి అవగాహన కల్పిస్తామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, మాస్టర్ ట్రైనర్లు రాము, ప్రెసైడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు త్రాగునీటి కష్టాలు రాకుండా చూసుకోండి

**ఆదేశాలు జారీ చేసిన మెదక్ జిల్లా కలెక్టర్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



ఈ వేసవికాలంలో ఎండలు బాగా కొట్టడంతో భూగర్భ జలాలు తగ్గిపోయాయి కాబట్టి మెదక్ జిల్లాలో మండలాలలో గ్రామాలలో త్రాగునీటి సమస్య ప్రజలకు రాకుండా చూసుకోవాలని త్రాగునీటి సమస్య ఉన్న గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు అత్యవసర పరిస్థితిలో ఏర్పడినప్పుడు తాగునీరు అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయడానికి అధికారులు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని రెండు రోజుల్లో గ్రామాల్లో తాగునీటిపై యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని నీటి సరఫరపై రోజు రిపోర్ట్ను కలెక్టర్ కార్యాలయం పంపించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రమేష్ పాల్గొన్నారు

## పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేలు చొప్పున నష్టపరిహారం అందించాలి

**మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి**

**కలెక్టర్ రాహుల్ రాజుకు వినతి పత్రం అందజేత**

**కార్యక్రమంలో పాల్గొన్న సునీత లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే**

**కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టుగానే రూ.500ల బోనస్ అందించాలి**



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి రైతుల పండించిన పంటకు క్వింటల్ కు 500 రూపాయలు చొప్పున బోనస్ అందించాలని అదేవిధంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని మెదక్ జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, ఎంపీపీ హరికృష్ణ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ కౌన్సిలర్ జయరాజు ఇతర బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గుండెపోటుతో యువరైతు మృతి

**కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు**

**చపెట్ట ముత్యంరెడ్డి**

**కుటుంబానికి రూ.5000లు ఆర్థిక సాయం**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట్ మెదక్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో ఆకుల శ్రీను వయసు 44 గల యువరైతు గుండెపోటుతో మరణించాడు అతడు మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఈ కుటుంబాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెప్పేట ముత్యంరెడ్డి దేవాదాయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రామ్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కుటుంబానికి ఆర్థిక సాయం కింద కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెపట ముత్యంరెడ్డి రూపాయలు 5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో బాజా రమేష్, బాజ నాగరాజు, భాజ తిరుమలయ్య, ఆకుల దుబ్బరాజ, ఆకుల ఎల్లం, ఆకుల సిద్ధ రాములు, బాజ రవీందర్, ఆకుల తిమ్ములు,ఆకుల మల్లేశం,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు చెప్పేట ముత్యం రెడ్డి మాట్లాడుతూ కుటుంబానికి ఎల్లవేళలా సహకారంగా ఉంటామని కాంగ్రెస్ ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకుంటుందని తెలిపారు.

## అంగరంగ వైభవంగా ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలు

**పాల్గొన్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాల్లో భాగంగా 4వ రోజు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా స్వామివారు గరుడ వాహనంపై వేంచేయగ రథంపై స్వామి వారిని నర్సింగ్ పల్లి గ్రామంలో రహదారుల వెంబడ ఊరేగించారు. సిరిసిల్ల గ్రామానికి చెందిన ఒగ్గు డోలు కళాకారుల విన్యాసం చూపరులను అబ్బురపరిచింది.గ్రామానికి చెందిన ఆడబిడ్డలు మంగళ హారతులతో స్వామి వారిని ఆహ్వానించారు. గ్రామ యువత ఆట పాటలతో రథ యాత్రలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. రథంపై స్వామి వారు ఊరిలోకి రావడంతో గ్రామం మొత్తం శోభాయమానంగా మారింది. ఈ కార్యక్రమాల్లో దేవనాథ జియర్ స్వామి ఆచార్య గంగోత్రి రామానుజదాస్ స్వామి, ప్రముఖ నిర్మాత శిరీష్, నర్సింహారెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, విజయసింహ రెడ్డి, శిరీష్, ఎంపీటీసీ రాములు, రవీందర్ యాదవ్, నర్సారెడ్డి, ప్రసాద్, రాజేశ్వర్, రమేష్, భాస్కర్, నరేందర్ మురళి, రాజేశ్వర్, యాజ్ఞాచార్యులు లక్ష్మణాచార్యులు, సంపత్ కుమారాచార్యులు, రోహిత్ కుమారాచార్యులు, నరసింహ మూర్తి స్వామి తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో**

## సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మూడు వందల ఏళ్ల క్రితమే మొఘల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి బహుజన వర్గాల కోసం పోరాటం చేసిన ధీరుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపాన్న గౌడ్., దోపిడిదారులను అంతమొందించి దొరల పాలనకు చరమగీతం పాడిన మహాత్ముడు పాపన్న గౌడ్. ఏ ఒక్క కులానికో, ఏ ఒక్క వర్గానికో కాకుండా అన్ని కులాలను కలుపుకపోయి బహుజన రాజ్య స్థాపనకు కృషి చేసిన అధినేత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. కొన్ని వందల సంవత్సరాల క్రితమే గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తి లిశ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఓబిసి మోర్చా అద్వర్యం లో పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.




## రాయిన్ చెరువు చెక్‌పోస్ట్ వద్ద రూ.5,80,000 స్వాధీనం

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో రాయిన్ చెరువు చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేయగా చెక్పోస్ట్ వద్ద ఒక కారులో సరైన పత్రాలు లేని రూ.5,80, 000లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా పోలీసు అధికారి మాట్లాడుతూ సరైన పత్రాలు లేనందున డబ్బులను ఎన్నికల అధికారికి అప్పగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
03-04-2024


# నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**వృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల అధికారులు కఠినంగా వ్యవహరించాలి.**

**ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి:**

**రాచకొండ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి పిలుపు**





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

రోజురోజుకు పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో అధికారులు అవసరమైన చట్టపర చర్యలు తీసుకొని నేరాల నియంత్రణ కోసం కృషి చేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి అధికారులతో కోరారు.అంతేకాక ఫిర్యాదులు చేసేందుకు పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులతో స్టేషన్ల సిబ్బంది స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను ఓపికగా విని, వారికి కావలసిన చట్టపర సహాయాన్ని, న్యాయాన్ని, చేయాల్సిన ఆవశ్యకత పోలీస్ అధికారులపై ఎంతైనా ఉందని డాక్టర్ తరుణ్ జోషి కోరారు. రాచకొండ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి, యాదాద్రి భువనగిరి జోన్ డీసీపీ, అదనపు డీసీపీలు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులతో మంగళవారం క్రైమ్ రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో యాదాద్రి జోన్ లోని వివిధ స్టేషన్లలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసుల విచారణ, ఇతర కేసుల విచారణ పురోగతి మీద సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు సిబ్బందికి ఉన్న పరిజ్ఞానాన్ని సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ.. రానున్న లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు, ఎన్నికల నిబంధనలకు సంబంధించి చట్టాలు, సెక్షన్ల మీద అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే కింది స్థాయి సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనలమీద పరిజ్ఞానాన్ని, అవగాహనను కల్పించడానికి సిబ్బందికి పలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కింది స్థాయి సిబ్బందికి అందించాలని అధికారులకు సూచించారు. యాదాద్రి జోన్ పరిధిలో ఎనిమిది స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్ ఏర్పాటు చేశామని, అక్రమంగా తరలిస్తున్న డబ్బు, మద్యం, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ఇతర నిషేధిత వస్తువులను పట్టుకోవడానికి అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో యాదాద్రి జోన్ లోని ఆయా స్టేషన్ల సిబ్బంది యొక్క పనితీరు గురించి తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. వారి ఫిర్యాదులకు తక్షణమే స్పందించి సత్వర న్యాయం చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి డీసీపీ శ్రీ రాజేశ్ చంద్ర ఐపిఎస్, అడిషనల్ డీసీపీలు, ఎసిపిలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షున్ని సన్మానించిన ఆర్మూర్ న్యాయవాదులు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన మల్లెపూల జగన్మోహన్ గౌడ్ ను బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఆర్మూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆర్మూర్ అధ్యక్షుడు తెడ్డు నరసయ్య బృందం శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా న్యాయవాదులు అందరు సమిష్టిగా సమస్యల పరిష్కారం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పోడేటి శంకర్, ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి అరుణ్, కోశాధికారి తుమ్మ సురేష్, సంయుక్త కార్యదర్శి సింధుకర్ చరణ్, సుర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలవికాస్ ఆధ్వర్యంలో జలదానం కేంద్రం

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం ఉగంపల్లి గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గాలి ఆశాకుమారి జ్ఞాపకార్థం దాత భర్తపురం కొమురెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన జలదానం కేంద్రాన్ని ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర మాట్లాడుతూ రోజురోజుకు ఎండలు తీవ్రమవుతున్న తరుణంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు జలదానం కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వేసవిలో జలదాన కార్యక్రమం వల్ల బాటసారుల దాహం తీరుస్తుందని ఇలా చేయడం వలన చాలా పుణ్యం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భర్తపురం ఉదయమ్మ కొమురెల్లి, మాజీ సర్పంచ్ బీసు పూల్లమ్మ మల్లేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి సోమన్న గ్రామ పెద్దలు, మహిళా సంఘాల లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్నానం కోసం దిగి నిజాంసాగర్ కాలువలో నీటమునిగి వ్యక్తి మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం ఠాణాకలాన్ గ్రామశివారులోని డి 47 నిజాంసాగర్ కాలువలో మంగళవారం ప్రమాదవశాత్తు పడి చెవుల శ్రీకాంత్ (25) అనే యువకుడు మృతి చెందాడు.ఎడపల్లి ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...ఠాణాకలాన్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ అదే గ్రామానికి చెందిన ఒకరు మరణించగా అతను అంత్యక్రియలకు వెళ్ళాడు..అంత్యక్రియలు పూర్తయ్యాక శ్రీకాంత్ ఊరు శివారులోని నిజాంసాగర్ కాలువలో స్నానం చేసేందుకు వెళ్ళాడు..స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు కాలువలో పడి నీటమునిగి మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు.శ్రీకాంత్ ఇంటికి రాకపోవడంతో బంధువులు వెళ్లి వెతకగా కాలువలో శవమై కనిపించాడని మృతుడి భార్య శైలేజ (నిఖిత)పోలీసులకు తెలిపింది.. మృతుడు శ్రీకాంత్ కు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి భార్య శైలేజ(నిఖిత)ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తున్నట్లు ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.

# త్వరలో ఓటిటిలోకి 'గామి'

**హైదరాబాద్:** నటుడు విశ్వక్ సేన్ నటించిన 'గామి' సినిమా ఓటిటిలో స్ట్రీమింగ్ కానున్నది. ఈ చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అడ్వంచర్ థ్రిల్లర్ గా బాక్సాఫీస్ వద్ద విజయవంతం అయింది. ఈ సినిమాతో విద్యాధర్ కాగిత డైరెక్టర్ గా టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చాడు. భారీ విజయాన్ని, రికార్డు స్థాయి కలెక్షన్లను ఈ సినిమా ఇప్పటికే స్వంతం చేసుకుంది. ఓటిటిలో ఏప్రిల్ 5న జీ5లో విడుదల కాబోతోందని ప్రచారం. తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ సినిమాలో విశ్వక్ సేన్ అఘోర పాత్రలో నటించారు. అభిమానులను మెప్పించారు. విజువల్స్, గ్రాఫిక్స్ కూడా బాగున్నాయని టాక్. విశ్వక్ సేన్ ప్రస్తుతం తెలుగులో నాలుగు సినిమాలు చేస్తున్నాడు.

# కుడా చైర్మెన్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు ఆదేశానుసారం మంగళవారం కాంగ్రెస్ నాయకులు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డిలు కలిసి ఇటీవల నూతన భాద్యతలు చేపట్టిన కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# రేవంత్ బీజేపీలోకి వెళ్లడం పక్కా

(మొదటి పేజీ తరువాయి)..

గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు రుణమాఫీ చేయలేదని ఈటల అనడం సిగ్గు చేటని, ఆయన ఆర్థికమంత్రిగా ఉన్నప్పుడే రూ. 16 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసింది నిజం కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. సమావేశంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



# బిజెపిలో చేరకపోతే అరెస్టంట : ఆతిషి

**న్యూఢిల్లీ:** 'బిజెపిలోనైనా చేరండి లేకపోతే నెలలోపల ఈడి అరెస్టుకైనా సిద్ధంగా ఉండండి' అని తనకు చాలా దగ్గరి వ్యక్తి అన్నారని ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకురాలు, ఢిల్లీ విద్యాశాఖ మంత్రి ఆతిషి మంగళవారం తెలిపారు. తనతో పాటు మరి ముగ్గురు ఆప్ నాయకులు సౌరభ్ భరద్వాజ్, దుర్గేశ్ పాఠక్, రాఘవ్ ఛధ కూడా అరెస్టవుతారని ఆ వ్యక్తి తెలిపినట్లు ఆమె తెలిపింది. తన ఇంట్లోనూ, తన బంధువుల ఇంట్లోనూ ఈడి దాడులు కూడా జరగొచ్చని ఆ వ్యక్తి తెలిపినట్లు వివరించింది. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ను జైలుకు పంపడంతో ఆప్ విచ్ఛినం కాబోదని కూడా ఆతిషి తెలిపారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను మనీ లాండరింగ్ కేసు, లిక్కర్ కేసులో మార్చి 21న ఈడి అరెస్టు చేసింది.బిజెపి ఢిల్లీలో రాష్ట్రపతి పాలన విధించాలనుకుంటోందని, పార్టీని దెబ్బతీసి శాసనసభ్యులను లాక్కోడానికి ఎరవేస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ పేర్కొంది. ఆప్ కు చెందిన కిరారి ఎంఎల్ఏ రితు రాజ్ ఝాకు కాషాయం పార్టీలో చేరేందుకు రూ. 25 కోట్ల ఆఫర్ కూడా ఇచ్చిందని ఆమ్ ఆద్మీ పార్టీ పేర్కొంది.

# వరంగల్ జిల్లా బార్ అధ్యక్షునికి ఘనసన్మానం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా తీగల జీవన్ గౌడ్ నూతనంగా ఎన్నికై, వరంగల్ జిల్లా కోర్టు ఆవరణలో అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంగళవారం శేర్ల అనిల్ కుమార్ వరంగల్ బార్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ కు శాలువాతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తీగల జీవన్ గౌడ్ మాట్లాడుతూ... నన్ను ఆదరించి, అభిమానించి, ఎంతో నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్న ప్రతి ఒక్క న్యాయవాదికి కృతజ్ఞతలు తెలిపారు. పదవులు అలంకారప్రాయంగా కాకుండా అంకితభావంతో పనిచేస్తూ న్యాయవాదుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తానని తెలిపారు. కోర్టులో నెలకొన్న సమస్యలతో పాటు, మౌలిక సదుపాయాల కల్పనకు పాటుపడతానన్నారు. అలాగే రాబోయే రోజుల్లో జూనియర్, సీనియర్, మహిళా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. అలాగే కోర్టులో బార్, బెంచ్ నడుమ సత్సంబంధాలను కొనసాగిస్తూ కక్షిదారులకు న్యాయ సేవలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది అల్లం నాగరాజు, శామంతుల శ్రీనివాస్, ఎ.ఆనంద్ మోహన్, గుంద్రాతి శ్రీధర్, బొమ్మ నాగరాజు, పరమేశ్వర్, సుభాష్, రాచర్ల సురేష్, పొలస శివ, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐపిఎస్ నుంచి రాష్ట్ర కార్యదర్శి కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాలను బహిష్కరిస్తున్నాం

**విద్యాసంస్థల యాజమాన్యాలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపణలు**

**పలుమార్లు మందలించినా వైఖరి మార్చుకోకుండా రాష్ట్ర బాధ్యులపైనే దూషణ**

**ఏఐపీఎస్యూ సంఘ ప్రతిష్టను అబాసుపాలు చేయడంతో వారిపై వేటు**

**పార్టీ నుంచి ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నాం**

**ఇకపై ప్రైవేట్ యాజమాన్యాల ను సంప్రదించినా, ఘర్షణకు పాల్పడినా క్రిమినల్ కేసు నమోదు చేసుకోవచ్చు**

**జిల్లా బాధ్యతలను అనిల్ కు అప్పగిస్తున్నాం**

**ఆర్ ఎస్ పి జిల్లా కార్యదర్శి యార్లగడ్డ సాయి బాబు**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఏఐపీఎస్యూ విద్యార్థి సంఘంలో రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించిన జ్వాలను బహిష్కరిస్తున్నట్లు రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి యార్లగడ్డ సాయిబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి యార్లగడ్డ సాయిబాబు మాట్లాడుతూ నేషనల్ సెక్రెటరీ, ఆర్ఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు ఆదేశానుసారం రాష్ట్ర, జిల్లా బాధ్యతలలో కొనసాగుతున్న కిరణ్, జ్వాలను సంఘం నుంచి బహిష్కరిస్తున్నామన్నారు. గతంలో అనేక సంఘాలలో పనిచేసి వలసగా ఏఐపీఎస్యు సంఘంలో వచ్చి విద్యారంగం సమస్యల పైన పనిచేయకుండా కేవలం వసూలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రైవేట్ విద్యా సంస్థల యజమాన్యాలను బ్లాక్ మెయిల్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేస్తూ సంఘం యొక్క ప్రతిష్టని అభసుపాలు చేస్తున్నారని అన్నారు. ఇటువంటి ఫిర్యాదులు గతంలో అనేకసార్లు రావడం జరిగిందని, ఎన్నిసార్లు మందలించినా వారి వైఖరి మార్చుకోవడం లేదని, ఆర్థిక అరచకాలు సృష్టిస్తూ విద్యార్థి సంఘానికి కళంకం తీసుకోవచ్చే విధంగా వ్యవహరించారని వివరించారు. జిల్లా పార్టీని గౌరవించకుండా రాష్ట్ర అధ్యక్షులని దూషిస్తూ సంఘంలో చేరిక చెల్లదు అంటూ నిన్న ప్రెస్ మీట్ పెట్టడం సంఘ నిర్మాణానికి విరుద్ధమైన చర్యగా పరిగణిస్తున్నామని, విద్యార్థి సంఘం అంటే ఎవరైనా చేరవచ్చు వీరి వ్యక్తిగతం కాదు అని అన్నారు. గతంలో అనేకమంది విద్యాసంస్థల యజమాన్యాలు వీరి ఆగడాలు భరించలేకపోతున్నామని ఫిర్యాదు చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఇకనుంచి ఏఐపీఎస్సీ సంఘానికి కిరణ్, జ్వాల లకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ సంఘం ప్రాథమిక సభ్యత్వం నుంచి, పార్టీ సభ్యత్వం కూడా రద్దు చేస్తూ జిల్లా కార్యదర్శి యార్లగడ్డ సాయిబాబు ప్రకటించారు. ఒక వేళ ఈ సంఘం పేరుతో డబ్బులు వసూలుకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వెల్లడించారు. దీంతోపాటు విద్య సంస్థల యాజమాన్యాలతో గాని, అధికారులతో గానీ ఎటువంటి ఘర్షణ పడినా, ఎటువంటి ఫిర్యాదులు ఉన్నా పార్టీకి గాని, ఏఐపీఎస్ సంఘానికి గాని ఏటువంటి సంబంధం లేదని అన్నారు. ప్రస్తుతం ఏఐపీఎస్యు జిల్లా బాధ్యతలు బొడ అనిల్ కు అప్పగిస్తున్నట్లు వెల్లడించారు.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
03-04-2024



# ఈ పాపం ఎవరిది ....?

- నీరు లేక ఎండుతున్న ఆ కేరు...! చేతికి వచ్చిన పంట పొలాలు బుగ్గి పాలు...?
- భూగర్భ జలాలు అడుగంటడంతో మోదున ప్రమాద ఘటికలు...!
- సాగు, తాగునీటికి తప్పని తిప్పలు...!





టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల, గ్రామాల్లో ఉ ండే వాగులు, వంకలు అప్పుడే ఎండిపోయాయి. ఒకప్పుడు పశువులకు తాగునీరు అందించి, పశుగ్రాసం పండేందుకు అనుకూలంగా ఉన్న ఆయా గ్రామాల వాగులు ప్రస్తుతం వెలవెలబోతున్నాయి.మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల కేంద్రం తో పాటు ఉగ్గంపల్లి, పగిడిపల్లి, విస్సంపల్లి, జయ్యారం,మన్నే గూడెం, తదిదర గ్రామాల గుండా ప్రవహించే ఆకేరు వాగు వేసవి మొదట్లోనే ఎండి పోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో నడి వేసవి లోనూ పశు వులకు నీరందించడమే కాక, గ్రామ ప్రజలకు ఆయా తాగు ,సాగు నీటి అవసరాలు తీర్చేవి. ప్రస్తుతం ఆ వాగు పూర్తిగా ఎండిపోవడంతో గ్రామాల్లో పశువులకు తాగునీరు దొరకక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఎండిపోయిన పంటలు..?

ఆయా గ్రామాల రైతులు ముఖ్యంగా ఆకేరు పరిసర ప్రాంతాలలో పంట సాగు చేసే రైతులు ఆకే రు వాగు పై ఆధార పడి పంట సాగు చేస్తూ జీవనం సాగిస్తారు ద్వారా ప్రతి సంవత్సరం పంటలు పండించేవారు. ఈసారి కూడా ఎప్పటిలాగే వరి సాగుచేసినప్పటికీ సరైన నీరు లేక గ్రామాల సరిహద్దు లోని వాగు ఎండిపోయి.వేసవి మొదట్లోనే భూగర్భ జలాలు అడుగంటి ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఆ వాగు కింద సాగుచేసిన పంటలు కూడా ఏమాత్రం చేతికి వచ్చే పరిస్థితి కనిపించటం లేదని రైతులు వాపోతున్నారు. దీంతో పశువులకు గ్రాసం కూడా కరువై పాడి రైతులు పశువులను అమ్ముకునే పరిస్థితి ఎదురైందని సగటు రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యేకు విన్నవించుకున్న ఫలితం శూన్యమే నా...?

చిన్న గూడూరు మండలంలో ఇప్పటికే కరువుఛాయలు అలుముకున్నాయి. ఆకేరు పరిసర ప్రాంత రైతులు మునుపెన్నడూ లేని నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. వాగు కింద నీటి లభ్యత ఉన్న సమయంలో వరి పంటతో పాటు ఇతర పంటలు పశుగ్రాసం, మరికొందరు కూరగాయలు సాగు చేసుకునేవారు. ప్రస్తుతం భిన్న పరిస్థితి నెలకొంది. వాగు మొత్తం ఎండిపోయి ఎడారిని తలపిస్తుంది. ఈ వాగు ఎండిపోవడంతో మండల రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వ పాలనలో మే నెలలో సైతం మత్తడి దునికిన ఆకేరు ఇప్పుడు వేసవి మొదట్లోనే ఆకేరు ఎండిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజుల కిందటే డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ దృష్టికి ఆకేరులో నీరు లేని పరిస్థితులను రైతులు వివరించగా వారం రోజుల్లో ఆకేరును నింపుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కానీ నేటికీ ఇరిగేషన్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దురదృష్టకరం వరి మడి ఎండి రైతు



అరిగోస పడుతున్న ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎకరాకి 25 నుండి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతు ఆకేరు లో నీరు లేక పొట్ట దశలో ఉన్న వరి మొత్తం ఎండిపోయే దశకు చేరుకున్నాయి. అయినా పాలకపక్షం రైతుల పక్షాన ఆలోచించకపోవడం శోచనీయంగా ఉందని రైతులు ఆవేదన చెందుతావున్నారు. ఆకేరులో జెసిబి లతో గుంతలు తోడించి మోటార్ల సహాయంతో నీళ్లు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్న మూడు రోజులు నుండి ఐదు రోజుల వరకు ఆ గుంతలో నీళ్లు ఉంటున్నాయి ఆ తర్వాత నీరు లేక గుంతలు ఎండిపోతున్నాయి రైతులు ఆవేదన, గోస తెలుసుకొ ని ఇప్పటికైనా డోర్నకల్ ఎమ్మెల్యే స్పందించి ఆకేరు లోకి నీటిని విడుదల చేయించాలని రైతులు వేడుకుంటున్నారు.

# శ్రామిక రాజ్య స్థాపనే.. సర్వాయి పాపన్నకు నివాళి...!

### కేజీ కేవస్ రాష్ట్ర అధ్యక్షులు యం.వి. రమణ

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





సంపద సృష్టించే శ్రామికులకు రాజ్యం వచ్చిన నాడే సర్వాయి పాపన్నకు నిజమైన నివాళి అని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి. రమణ అన్నారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న 314వ వర్ధంతి సభ సుందరయ్య విజ్ఞాన కేంద్రం టి పి ఎస్ కే హాల్లో కేజీ కేవస్, టి టి పి ఎస్ కే సంయుక్తంగా నిర్వహించన ఈ కార్యక్రమం తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం (టి పి ఎస్ కే )రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. సర్దార్ సర్వాయి పాపన్న 314వ వర్ధంతి సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎం వి రమణ మాట్లాడుతూ కష్టజీవుల శ్రమను దోచిన ధనవంతులు, కోటీశ్వరులు రాజ్యం ఏలుతున్నారని అన్నారు. అవినీతి, అక్రమాలు పెరిగిపోయి రాజకీయ నాయకులు కలుషితమవుతున్నారని చీకొట్టాల్సిన రాజకీయ పార్టీలు అక్కున చేర్చుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చొక్కాలు మార్చినంత ఈజీగా పార్టీలు మారుతున్నారని వారికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. కుల , మత భేదాలను మరిచి భారతీయులుగా బ్రతుకుదామని అన్నారు. భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ “పోరాడే వాడే పరిపాలన కు అర్హుడు” అని పోరాడి నిరూపించిన ధీరుడు,బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. సకలజన సైన్యాన్ని కలుపుకొని శ్రామిక రాజ్యం కోసం పోరుసల్పి వీర మరణం పొందారని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాశక్తి సంపాదకులు ఎస్ వినయ్ కుమార్, టి పి ఎస్ కే నాయకులు జి రాములు, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్ నాయక్, స్వాతంత్ర సమరయోధులు సంఘం సీనియర్ నాయకులు అబ్బ గాని బిక్షం కేజీ కేవస్ రాష్ట్ర ఉ పాధ్యక్షులు వి. వెంకట నరసయ్య, ఎం కృష్ణ స్వామి, ప్రభాకర్, పొన్నం రాజయ్య, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కడియం కావ్యకు శుభాకాంక్షలు తెలిపిన అంబేడ్కర్ సంఘం నాయకులు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కడియం కావ్యను సోమవారం కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించారు. దీంతో తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, మండల యూత్ నాయకులు బోయిని రవికుమార్ యాదవ్, ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కుమార్ లు మంగళవారం హన్మకొండలోని కడియం శ్రీహరి నివాసంలో కడియం కావ్యకు పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నర్సయ్య మాట్లాడుతూ... తెలంగాణ అంబేడ్కర్ సంఘం కాంగ్రెస్ పార్టీకి పూర్తిమద్దతు తెలుపుతుందన్నారు. వరంగల్ ఎంపీగా కడియం కావ్య గెలుపుకు తమ సంఘం శక్తివంచన లేకుండా కృషిచేస్తుందని అన్నారు.

# వరంగల్ జిల్లా 4వ తరగతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా తెలంగాణ నాలుగవ తరగతి యూనియన్ ఎన్నికలు ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ ఎల్.దాస్యనాయక్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా వరంగల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వరంగల్ జిల్లా టి.ఎన్.జి.ఓ. అధ్యక్షులు గజ్జెల రాంకిషన్ మాట్లాడుతూ... నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ, జిల్లాలో నాలుగవ తరగతి ఉద్యోగుల సంక్షేమానికి పాటుపడాలని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గానికి నియామక పత్రాలను వరంగల్ జిల్లా టి.ఎన్.జి.ఓ. అధ్యక్షులు రామ్ కిషన్ చేతుల మీదుగా ఇచ్చారు. నూతన అధ్యక్షులుగా ఎం.సాంబయ్య, కార్యదర్శి కె.భానుప్రకాష్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.మల్లేశంను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాలుగవ తరగతి అసోసియేట్ అధ్యక్షులు ఎల్.దాస్య నాయక్, వరంగల్ జిల్లా టీఎన్జీవో అధ్యాక్షులు జి.రాంకిషన్, కార్యదర్శి జి.వేణు గోపాల్, కోశాధికారి పి.సదానందం, జిల్లా భాధ్యులు రజనీకాంత్, హనుమకొండ నాలుగవ తరగతి కార్యదర్శి సి.హెచ్.రాజు తదితరులు పాల్గొన్నారు.

# లైబ్రరీలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

### కేయూలో విద్యార్థుల భారీ ర్యాలీ, విసి బిల్డింగ్ ముందు ధర్నా

### కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డికి వినతి పత్రం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:






కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీలో వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించా లని డిమాండ్ చేస్తూ పి.డి.ఎస్.యు, గిరిజన విద్యార్థి సంఘం, ఏ.బి.ఎస్.ఎఫ్, బి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కేయూ లైబ్రరీ నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీసీ బిల్డింగ్ ముందు గంటసేపు ధర్నా చేసి, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, గిరిజన విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు నాయక్, ఏ.బి.ఎస్.ఎఫ్. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంద నరేష్, బి.ఎస్.ఎఫ్. కేయూ ఇన్చార్జి బొట్ల మనోహర్ లు మాట్లాడుతూ.. కేయూ లైబ్రరీలో పేరుకుపోయిన సమస్యల వలన పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థుల చదువులకు ప్రధాన ఆటంకంగా మారుతున్నాయని, సంబంధిత యూనివర్సిటీ అధికారులు స్పందించి లైబ్రరీలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లైబ్రరీలో విద్యార్థులకు తక్షణమే చల్లని మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఉదయం ఎనిమిది గంటల నుండి రాత్రి పది గంటల వరకు లైబ్రరీనీ కొనసాగించాలని, లైబ్రరీలో ఇంటర్నెట్, వైఫై సౌకర్యం కల్పించాలన్నారు. విద్యార్థులకు 2 వందల కుర్చీలు, ఫ్యాడ్స్ తో పాటు ఫ్యాన్స్, లైట్స్ ఏర్పాటు చేయాలని, బాత్రూమ్స్ రోజుకు మూడుసార్లు క్లీన్ చేయించి వాటర్ సౌకర్యం ఉండేటట్లు చూడాలని, లైబ్రరీలో అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన బుక్స్, మాస పత్రికలు ఏర్పాటు చేయాలని, రోజువారి న్యూస్ పేపర్లను క్రింది రూములోనే విద్యార్థులు చదువుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని యూనివర్సిటీ అధికారులను కోరారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి మాట్లాడుతూ... తక్షణమే విద్యార్థులకు మంచినీటి సౌకర్యం ట్యాంకర్ల ద్వారా కల్పిస్తామని, పది రోజుల్లో బోర్ వేసి వాటర్ ప్లాంట్ ను శాశ్వత ప్రతిపాదికన ఏర్పాటు చేస్తామని, లైబ్రరీలో నెలకొన్న సమస్యలన్నింటినీ ఒక్కొక్కటిగా శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, ఎస్.డిఎల్.సి డైరెక్టర్ ఆచార్య వి.రామచంద్రం, కె.యు.ప్రిన్సిపాల్ బి.సురేష్ లాల్, విద్యార్థి సంఘాల నాయకులు రమేష్, కచర, మచ్చ పవన్ కళ్యాణ్, కుమార్ రాథోడ్, నరేందర్, కిరణ్, సాయి, శ్రావణ్, సోమేశ్, పృథ్విరాజ్, ప్రసాద్, శశి, రమేష్, శ్రీకాంత్, ప్రశాంత్, ప్రియాంక, సురేఖ, సంధ్య, రాజశ్రీ, సానియా, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# అడ్మిషన్ల కోసం ఉపాధ్యాయులను వేధిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### ప్రభుత్వానికి టిపిటీఎఫ్ డిమాండ్

### ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సునిల్ కుమార్ చంద్రగిరి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



విద్యార్థులకు విద్యను అందించడం కన్నా వ్యాపారమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ (టి.పి.టి.ఎఫ్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అడ్మిషన్ల కోసం ఉపాధ్యా యులను మండుటెండలో ఇల్లిల్లూ తిప్పుతూ, ఉపాధ్యాయ వృత్తిని అగౌరవ పరచడమే కాక, ఉపాధ్యాయులకు అడ్మిషన్ల టార్గెట్ పెట్టి, జీతాలు ఇవ్వమని మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో 70 శాతానికి పైగా మహిళా ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. వారి బాధలు వర్ణనాతీతం. వసంత పంచమి పేరిట ఆనాడు మొదలైన ఈ అడ్మిషన్ల వేట జూన్ వరకు కొనసాగుతోంది. మండుటెండలో రోడ్ల వెంట ఇల్లిల్లూ తిరిగి విద్యార్థులను వారి పాఠశాలలో అడ్మిషన్ చేయించే బాధ్యత మీదే అంటూ యాజమాన్యాలు హుకుం జారీ చేస్తున్నారు. చేయకపోతే ఉద్యోగం ఉ ండదు, ఇంక్రిమెంట్లు ఉండవు, జీతాలు ఇవ్వమనీ బెదిరింపులకు పాల్పడుతున్నారు. కొందరు యాజమాన్యాలు నెలలో 30 రోజులు రావాల్సిందే అని, ఒక్క పూట బడులు మొదలైనా, పూర్తి స్థాయిలో పాఠశాలలు నడుపుతూ సెలవులు ఇవ్వకుండా, క్యాంపేనింగ్ పేరుతో హింసకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రచారంలో ఉపాధ్యాయులు ఎన్నో అవమానాలకు గురౌతున్నారు. అంతే గాక వడదెబ్బ తగిలి అనారోగ్యంపాలై, మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయని అన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులను నేడు రోడ్ల మీద మండు టెండలో ఇల్లిల్లూ, గల్లి గల్లి తిప్పుతూ మార్కెటింగ్ ఏజెంట్లలాగా తయారు చేసి, పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యాలు ఏ టీచర్ కు ఎలాంటి సమస్య వచ్చినా దానికి పూర్తి బాధ్యత, ఆయా సంబంధిత పాఠశాల యాజమాన్యమే వహించాలని, ఇప్పటికైనా యాజమాన్యాలు ఇలాంటి ప్రచారాలను చేయకుండా ఉ పాధ్యాయులను, ఉపాధ్యాయ వృత్తిని గౌరవించే విధంగా చూడాలని, యాజమాన్యాలు తమ తీరు, వైఖరి మార్చుకోవాలని కోరారు. లేని యెడల అలాంటి యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులకు, ప్రభుత్వానికి ఫిర్యాదులు చేసి, ఆయా సంబంధిత పాఠశాలల ముందు ధర్నాకు దిగి, వాటి గుర్తింపును రద్దు చేసేవరకు, పోరాడుతామనీ తెలంగాణ ప్రైవేట్ టీచర్ ఫోరమ్ తరుపున హెచ్చరిస్తున్నామని సునీల్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో టి.పి.టి.ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతలపై అనుచిత వ్యాఖ్యలు..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిఆర్ఎస్ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మెదక్ లోక్ సభ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావుపై ఎఫ్ఐఆర్ నమోదైంది. మాజీ మంత్రి హరీశ్ రావు, దుబ్బాక ఎంఎల్ఎ కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ లోక్ సభ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేశారు. ఈ మేరకు సంగారెడ్డి ఎంఎల్ఎ చింతా ప్రభాకర్ రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌లోని ఇపి కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఇటీవల సంగా రెడ్డిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన తన పేరు తీస్తే గుడ్డలూడదీసి కొడతానంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డిలనునుద్దేశించి కామెంట్ చేశారు. సంగారెడ్డి అంబేద్కర్ చౌరస్తాలో పండబెట్టి తొక్కుతానంటూ హెచ్చరించారు. ఎన్నికలయ్యేంత వరకు రఘునందన్ అనే పేరు తీయొద్దంటూ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ వ్యాఖ్యలపై పోలీసులకు సంగారెడ్డి ఎంఎల్ఎ చింతా ప్రభాకర్ ఫిర్యాదు చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066